### ఆధునిక వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, తెగుళ్ల మందులపాత్ర - నెల్లూరులో సదస్సు

# ఈ ఏడే నెల్లూరులో భూసార పరీక్షా కేంద్రం

## వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టరు టి. ఏ. రెడ్డిగారి ప్రకటన:

## అభ్యుదయ రైతుసంఘంకృషికి, సాధించినకార్యాలకు ప్రశంసలు


సుఫల

वुफला

వ్యవసాయ
అధికోత్పత్తికి
అత్యుత్తమమైన
రసాయన మిశ్రమ
ఎరువులు

సుఫల 20 : 20 : 0 అమ్మోనియం నైట్రేట్ ఫాస్ఫేట్

సుఫల 18 : 18 : 9 } అమ్మోనియం నైట్రేట్ -
సుఫల 15 : 15 : 15 } ఫాస్ఫేటు - పొటాష్.

వీటిలో ప్రధాన పోషకపదార్థాలు నత్రజని, భాస్వరము, పొటాష్.కాక ఉపపోషక పదార్థాలు కేల్సియం, మెగ్నీషియం, సల్ఫర్ కూడా మిళితమైయున్నవి.

అన్నిపైర్లకు అన్ని నేలలకు అమోఘముగా పని చేయును.

ఆంధ్రప్రదేశ మందంతట మాచే నియమింపబడిన వ్యాపారస్తులవద్ద లభించును.

ఉచిత భూసార పరిశీలన రైతు సోదరులకు మా సేవ.

ఇతర వివరములకు:-

సీనియర్ ఆగ్రానమిస్ట్,
ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
(ట్రాంబే యూనిట్)
5-10-173, ఫతేమైదాన్‌రోడ్, :: హైదరాబాద్-4.


నాల్గవ ప్రణాళికకాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలో ఒక భూసార పరీక్షాకేంద్రం నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని; మొదటగా 1969-70 లో నెల్లూరులో నెలకొల్పాలని ఉద్దేశిస్తున్నామని, వ్యవసాయ శాఖ డైరెక్టరు డాక్టరు టి. ఏ. రెడ్డి, మొన్న 20 తేది జిల్లా అభ్యుదయ రైతు సంఘ 'ఎరువులు-తెగుళ్ళ మందుల' సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతూ, వెల్లడించారు.

సదస్సు నెల్లూరులో విజయవంతంగా జరిగింది. వివిధ ఎరువులు-తెగుళ్లమందుల వుత్పత్తి సంస్థలకు చెందిన నిపుణులు ప్రయోజనాత్మకమైన ప్రసంగాలు చేశారు. ఆసక్తిజనకమైన విజ్ఞానాత్మకమైన ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి.

గత ఆగస్టులో జరిగిన సామశీల సభలో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఆనాటి సభకు అంతమంది రైతులు రావడం అపూర్వమేనంటూ; తాను గతంలో రైతాంగాన్ని సంఘటిత పరచాలని వ్యయత్నించి విఫలులయ్యానని, సామశీల సభకు రైతాంగం అంతమంది వచ్చారంటే పెన్నలో చెరువుల్లో చుక్క నీళ్ళు లేకపోబట్టే వచ్చారని, లేకుంటే ఒక్కరూ అంతువుండేవాళ్ళు కాదని చమత్కారంగా అన్నారు. మొన్న అభ్యుదయ రైతుసంఘం సదస్సు విషయంలో రైతుల క్రియాశీలతని చూచి

### మా కర్షక లేఖరి

నప్పుడు రామచంద్రారెడ్డిగారి పైమాటలు జ్ఞాపకానికొచ్చాయి. ఏదో గొంతుమీద కూర్చొని వరుసగులాభీయడం, ప్రాధేయపడడం, అర్జీలిచ్చుకోవడం, సిఫారసులు చేయించుకోవడం వంటి దౌర్భాగ్యపు నిస్సహాయస్థితి తప్ప; సంఘ బలంతో వర్గ సౌభాగ్యాన్ని గౌరవంగా పెట్టుగా కాపాడుకునే యోగం,

—కొరవ 12వ పేజీలో

# ఎరువులు తెగుళ్లు-ప్రదర్శనశాలలు

మొన్న 20 తేది అభ్యుదయ రైతు సంఘంవారి ఆధ్వర్యంలో టౌన్‌హాల్లో ఏర్పాటైన "ఎరువులు, తెగుళ్ల మందులు వగైరా వ్యవసాయవిషయ సంబంధమైన ఎగ్జిబిషన్"లో నామటుకునన్ను ఆకర్షించిన అంశాలు రెండుమాత్రమే.

1) 'షావాలెస్' కంపెనీవారి ప్రదర్శనశాలలో దర్శనమిచ్చిన 'స్ప్రింక్లర్ ఇరిగేషన్' (పైపులద్వారా పొలంపైన జల్లులు కురిపిస్తూ నీరు పెట్టడం) గూర్చిన చిన్న విభాగం. నీటికోసం ఎన్ని తంటాలు పడుతున్నామో, మెట్టప్రాంతాల్లో మరీ ఎదురవుతున్న అవస్థలు చూస్తుంటే ఈ పద్ధతే మనకు వుత్తరోత్తరా శరణ్యం కాబోతుందేమో ననిపిస్తున్నది. ఈ 'స్ప్రింక్లర్ ఇరిగేషన్' అంటే ఏమిటయ్యా అంటే- వుదాహరణకు మన మెట్ట ప్రాంతాల్లో బావి నీళ్ళతో 6 ఎకరాలు సాగవుతున్న దనుకోండి. ఆ రైతుకు ఆ ఆరెకరాలే గాకుండా ఇంకో నాలుగెకరాలపొలంకూడా పక్కనే వుందనుకొందాం. ఆ బావినీళ్ళతో ఆ పదెకరాలసాగు వీలుకాకుండా వుందనుకుంటే యీ 'స్ప్రింక్లర్' పైపులమర్చుకొంటే ఆ పదెకరాలూ సాగుచేసుకొనేవీలు చేకూరుతుంది. అంటే వున్ననీటినే వేస్టుగాకుండా సాధ్యమైనంత ఎక్కువపొలానికి అందజేయడం అనేది యీ 'స్ప్రింక్లర్' పద్ధతివల్ల సాధ్యమవుతున్నదన్నమాట. అంటే నీటిఎద్దడి వున్న ప్రాంతాల్లో యిది బాగా వుత్తరోత్తరా ప్రచారంలోకి రావచ్చును.

ఇదిచూచి వొకరిద్దరు రైతుమిత్రులు వురవుర పుట్టినట్లున్నది- తమ మెట్టపొలాల్లో పెట్టుకోవాలని వాకబు చేస్తుండినారు. వీళ్ళు పెట్టిలోగానే మన జిల్లాలో మొదటిదఫాగా స్ప్రింక్లింగ్ ఇరిగేషన్ను బహుశా వచ్చే వొకటిరెండు నెల్లలోగానే వొక అభ్యుదయరైతు ప్రవేశపెట్టవచ్చు. అప్పుడు దీని పూర్తి వివరాలుగూర్చి వివరంగా తెల్పుకుందాం.

### మా విమర్శక విలేఖరి

ఇకపోతే ఈ ఎగ్జిబిషన్లో నన్ను ఆకర్షించిన రెండోవిషయం మన వ్యవసాయ శాఖాధికారుల అజ్ఞానం, మన్నించాలి యీ మాట వాడుతున్నందుకు. ఇక్కడ యీ కంపెనీలవారు పెట్టిన కొన్నిరకాల స్ప్రేయర్లు వున్నాయనీ, పెస్టిసైడ్ మందులు వస్తేస్తున్నాయనీ, కొన్నిరకాల ఎరువులున్నాయనీ వ్యవసాయశాఖ అధికారులకే తెల్పినట్లులేదు. వాటివివరాలు, సాంకేతిక విషయాలు గుచ్చిగుచ్చి అడిగి తెల్పుకుని అర్థంచేసుకుంటుండిన కొందరు వ్యవసాయ వున్నతాధికారుల్ని నా కళ్ళారా చూశాను. అట్లాంటి వ్యవసాయ శాఖాధికారులకే యీ విషయాలు, యివున్నాయనేవుంకి తెలియలేదంటే ఇక మామూలు రైతాంగానికి యేమి తెలుస్తుంది చెప్పండి?

ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్న వ్యవసాయ కంపెనీలు మొత్తం ఐదు- అట్యుంటిర్యాలిస్ ఇండియా (శాశా ఏషియా పెస్టిసైడ్), ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్‌వారు,

—కొరవ 11 వ పేజీలో

# ఎరువుల సదస్సు

( 4 వ పేజీ తరువాయి )

రాక మనరైతాంగానికి లేదా అనే ఆవేదన కలిగింది. గోళ్ళుగిల్లుకుంటూ ఇండ్లలో కూర్చుంటారు, సోమరిపోతులుగా బీడీలాడు తుంటారు, నిరుద్యోగులుగా రేవులకు పరు గెత్తుతారు, (బంకరోడ్లలో వాళ్ళ ముందు కాకాలాని కొడతారు కాని, ఉప యోగకరమైన ఒక పనికి రాలేరు ఈ రైతాంగం. అందరిసంగతి మనకెందుకు, ఈ నెల్లూరు రైతాంగ గర్వితవైఖరిని మాత్రం గర్హించకుండా వుండలేము.

తమలో ఐక్యతవుంటే ప్రభుత్వాన్ని తమవద్దకు రప్పించుకోవచ్చుననే సంగతి రైతాంగం గ్రహించలేకున్నది. ప్రాధేయ పడినా కానిపనులు సంఘబలంతో చిటి కెలో కాగలవనే గ్రహింపుకూడా వీరిలో లేదు. ఇతరదేశాలలో రైతుసంఘాలు ఎంత పుష్టిగావుండి, ఎంతగా మాట చెలాయింపు చేసుకుంటుంటేది వీరు తెలుసుకునేట్టుగా లేదు. సంఘాన్ని బలపరచుకుంటే ధరలు, ఇతర రైతుసమస్యల విషయంలో ప్రభు త్వానికి ఆదేశించే అవకాశముంటుందనే అవగాహనకూడా వీరికిలేదు. ఇంతటి జాగృతిలేని, చైతన్యంలేని, ఆత్మవిశ్వాసం లేని, కాసిన మనస్తత్వాన్ని వీడలేని రైతాం గానికి ఏనాటికైనా ముక్తివుంటుందా అనే సందేహం కలుగుతుంటుంది.

ఈ కంఠశోష ఎందుకు, ఇక అసలు విషయానికొస్తాము:

ఆధునిక వ్యవసాయంలో రసాయనిక ఎరువులు-తెగుళ్ళ మందుల పాత్రను గూర్చిన సదస్సు యిది. గతంలో అభ్యు దయ రైతుసంఘం ఆధ్వర్యాన రెండు సద స్సులు జరిగాయి; చెరకునుగూర్చి ఒకటి, అధికదిగుబడినిచ్చే వరివంగడాలను గూర్చి మరొకటి. ఇది మూడవది. రైతాంగంలో ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని వెదజల్లా లనే సత్సంకల్పంతో ఏర్పాటుచేయబడు తున్న సదస్సులివి. 20 తేది వుదయం ఎరువులనుగూర్చి, మధ్యాహ్నం మందులను గూర్చి వుపన్యాసాలుసాగాయి. వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రారంభో త్సవం జరపవలసింది. కాని హైదరా బాదులో పరిస్థితులకారణంగా వారు రాలేక పోయారు. అందువల్లే అధ్యక్షతవహించ వలసిన డైరెక్టరు డాక్టరు టి. వి. రెడ్డిగారు ప్రారంభించారు. శ్రీ రేబాల లక్ష్మీనరసా రెడ్డిగారు అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ కాకాణి రమణారెడ్డిగారు వుపన్యాసకు లను వేదికమీదకు పిలువగా శ్రీగునుపాటి రామచంద్రారెడ్డి డైరెక్టరుగారిని,శ్రీ బెజ్జూరు కృష్ణారెడ్డి ఆర్. ఎల్. రెడ్డిగారిని మాలా లంకృతులను చేశారు; సంఘంపక్షంగా శ్రీ టి. వి. రెడ్డి ఆహూతులకు స్వాగతం పలికారు.

అధ్యక్షత వహించిన ఆర్. ఎల్. రెడ్డి గారు సదస్సుకు రైతులు అంత తక్కువగా హాజరుకావడం చాల బాధగా వున్న దన్నారు. ఏడ్చేదాని మొగుడొస్తే నా మొగుడొస్తాడులే అనే సామెతలాగా పత్రి కలలో చదివి తెలుసుకోవచ్చులేఅని కొం దరు, హాజరైనవారికి వచ్చేలాభం మనకు ఎట్లారాకుండా పోతుందిలే అని మరికొం దరు తాత్సారంతో సభకు రాలేదేమో నన్నారు. అభ్యుదయ రైతుసంఘం రాజకీ యాలకు అతీతమైనసంఘమని, ఆంధ్రలో ఇటువంటి సంఘం లేదని వారన్నారు. నెల్లూరుకు మొలగొలుకులవల్లనే పేరొచ్చిం



పై చిత్రం: అభ్యుదయ రైతుసంఘం సదస్సు వేదికమీద డైరెక్టరు డాక్టరు టి. వి. రెడ్డి; సంఘ అధ్యక్షులు ఆర్. ఎల్. రెడ్డి, గునుపాటి రామచంద్రారెడ్డి; వారితో ముచ్చటిస్తున్న కార్యదర్శి కాకాణి రమణారెడ్డి.
క్రిందిచిత్రం: డైరెక్టరును మాలాలంకృతునిచేస్తున్న గునుపాటి రామచంద్రారెడ్డి

దని, ఆ ప్రాముఖ్యతను కాపాడుకోవాలని కోరారు. స్టేట్ బ్యాంకిద్వారా శ్రీ రామిా రైతాంగానికి చేస్తున్న సేవను ప్రశంసిం చారు. రైతుసంఘం బలంగావుంటే పిల్లి పెసర వంటివాటికి కోర్టు రిట్లద్వారా సిస్తు తెచ్చుకోవలసిన దుర్గతి రైతులకు పట్టేది కాదన్నారు.

డాక్టరు టి. వి. రెడ్డిగారి ప్రారంభోప న్యాసమంటే, సాయంత్రపు పరిసమాప్తి వన్యాసం చాల చక్కగావుండినది. రైతు లోకాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని ఆయన తడిమారు.

—తరువాయి 7 వ పేజీలో




ఈ దూరు

శ్రీ వితలింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవములు

కార్యక్రమము

28–4–69 రాత్రి అంకురారోహణ - దేవస్థానం ట్రస్టీ.
29–4–69 రాత్రి ధ్వజారోహణ - లేట్ కానల దానమ్మగారి ధర్మంప్రకారంట్రస్టీ.
30–4–69 రాత్రి రావణసేవ - పన్నూరు శేషమ్మగారు.
1–5–69రాత్రి నందిసేవ - కోడూరు శేషారెడ్డిగారు. ( నెల్లిపూడివారి కమతం తరవున. )
2 5–69 ఉ॥ రథోత్సవం - లేట్ కడివేటి మల్లయ్యగారి ధర్మంప్రకారంట్రస్టీ
.. రాత్రి కల్యాణం - కనిశెట్టి చెంచయ్య - వాకాటి సుబ్రహ్మణ్యం - చక్కా సుబ్బరత్నంగార్లు (మండపం)
3–5–69 రాత్రి పార్వేట - లేటు పెల్లేటి సుబ్బమ్మగారి ధర్మం ప్రకారం - పోలంరెడ్డి బలరామిరెడ్డిగారు.
4–5–69 సా॥ గంధంఉత్సవం - పన్నూరు శేషమ్మగారు.
.. రాత్రి ఏకాంతసేవ - రాపర్ల సుబ్బానాయుడుగారు.

కథాకాలక్షేపములు

29–4–69 రాత్రి 9 గంటలకు - పాకాల వాస్తవ్యురాలు కుమారి టి. సుందరాంబ భాగవతారిణిగారిచే హరికథా కాలక్షేపములు.
30–4–69 రాత్రి 9 గంటలకు శ్రీ వెంకట్రామా నాట్యమండలి కూచిపూడివారిచే

ఉషాపరిణయం

( నృత్యనాటకము )

ఉష: ప్రెసిడెంటు అవార్డు గ్రహీత శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ

బాణుడు : మహంకాళి సత్యనారాయణశర్మ.
శివుడు & అనిరుద్ధుడు : మహంకాళి శ్రీరామశర్మ.
శ్రీకృష్ణుడు : పి. వెంకటేశ్వరులు.
చిత్రరేఖ : వి. రాఘవయ్య.
పార్వతి : పి. రత్తయ్య.
సూత్రధారి : బి. యల్. సుందరరామశాస్త్రి.
సహకారం : పి. అదినారాయణ.
రంగపూజ : జే. విజయకుమార్ — యం. సుబ్బారావు.

ఆర్కెస్ట్రా: శ్రీ జి. కె. దేవర (ఫ్లూటు) — శ్రీ సి. హెచ్. కృష్ణమూర్తి (వయొలిన్) — శ్రీ కె. నరసింహం (మృదంగం.)

29–4–69 తేది నుండి 3–5–69 తేది వరకు ప్రతిదినం రాత్రి 10 గంటల నుండి - టి. పెంచలయ్య అండ్ పార్టీవారిచే నాదస్వరకచ్చేరి జరుపబడును.

జలదంకి అన్నపూర్ణమ్మ — వంశపారంపర్య ధర్మకర్త.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)